క్లుప్తంగా

ఘనంగా బొడ్రాయి పండుగ



పూజలు నిర్వహించిన కొత్త ప్రభాకర్‌రెడ్డి

తొగుట(దుబ్బాక): మండలంలోని కాన్గల్ గ్రామంలో బొడ్రాయి పండుగ సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి వేర్వేరుగా పాల్గొన్నారు. వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామదేవతల కృపతో ప్రజలు సుభిక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య, కాంగ్రెస్, బీఆర్‌ఎస్, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రాణించిన కళాకారులు



ప్రశంసాపత్రాలతో కళాకారులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): తమిళనాడులోని రామేశ్వరంలో సోమవారం జరిగిన నృత్యంజలి నృత్య పోటీలలో జిల్లా కేంద్రానికి చెందిన కళాకారులు రాణించి బహుమతులు అందుకున్నారని హిమగిరి నృత్య అకాడమీ నిర్వాహకురాలు సృజన తెలిపారు. సిద్దిపేటకు చెందిన రేవతి, అవని, రేణుప్రియ, శ్రీవర్ణిని, ఆద్య ప్రతిభ చూపారని, నిర్వాహకులు షీల్డ్, ప్రశంసా పత్రాలను అందజేశారని చెప్పారు.

తాగునీటి బోరు ప్రారంభం



మోటారును ప్రారంభిస్తున్న నాయకులు

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని పందిల్ల ముదిరాజ్ సంఘ భవనం వద్ద చేసిన బోరుకు సోమవారం మోటారు బిగించి ప్రారంభించారు. బీజేపీ నాయకుడు లక్కిరెడ్డి తిరుమల మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు తాగునీరు అందించాలని అడిగిన వెంటనే ఎంపీ నిధుల నుంచి బోరు బావులు మంజూరు చేశారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారముకు కేంద్ర మంత్రి కృషి చేస్తారని చెప్పారు. రాంగోపాల్‌రెడ్డి, భూక్య సంపత్‌నాయక్ పాల్గొన్నారు.

మండల టాపర్‌కు సన్మానం



హర్షితను సన్మానిస్తున్న హెచ్‌ఎం రేవతి, ఉపాధ్యాయులు

బెజ్జంకి(సిద్దిపేట): ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థి శానగొండ హర్షితను సోమవారం హెచ్‌ఎం రేవతి సన్మానించారు. మరింత ప్రతిభ కనబరిచి ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో హర్షిత తల్లిదండ్రులు విష్ణు, అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం



చెక్కు అందిస్తున్న అముర రాజయ్య, అనసూయ

కొమురవెల్లి(సిద్దిపేట): మల్లికార్జున స్వామి ఆలయంలో కొనసాగుతున్న నిత్యాన్నదానానికి తమ్మడపల్లికి చెందిన భక్తులు అముర రాజయ్య అనసూయ దంపతులు సోమవారం రూ.1,00,116ల చెక్కును ఆలయ ఈఓ అన్నపూర్ణకు అందించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ శ్రీనివాస్, ప్రధానార్చకుడు మహదేవుని మల్లికార్జున్, సూపరింటెండెంట్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడిపై ఫిర్యాదు

చేర్యాల(సిద్దిపేట): స్థానిక ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న వైద్యుడు విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ హేళనగా మాట్లాడారని దాసరి అనిల్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం రాత్రి 11.30కు తన కూతురు కడుపునొప్పితో బాధపడుతుండగా ఆస్పత్రికి తీసుకువచ్చి, వైద్యుడు కల్యాణ్‌చక్రవర్తిని కలిసి సిరప్ ఇవ్వాలని కోరగా అమర్యాదగా మాట్లాడారన్నారు. ఆ వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజల ఆకాంక్షలకు ప్రతీక తెలంగాణ

జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ పార్టీలు, సంఘాలు, విద్య సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆయా పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజల ఆకాంక్షలు, ఆశలకు ప్రతీకగా తెలంగాణ ఏర్పడిందని పలువురు వక్తలు పేర్కొన్నారు.



గజ్వేల్‌రూరల్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తదితరులు



దుబ్బాక మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి



బీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



దౌల్తాబాద్(దుబ్బాక): జాతీయజెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ దుబ్బాక ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి



చిన్నకోడూరులో నినాదాలు చేస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ



సిద్దిపేటజోన్: మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన మంజుల, ఆశ్రిత్



చేర్యాల మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కమిషనర్ నాగేందర్ తదితరులు



నంగునూరులో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ నాయకుల జెండా వందనం



మిరుదొడ్డి(దుబ్బాక): తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండావందనం చేస్తున్న అధికారులు



బెజ్జంకి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్ పతాకావిష్కరణ



తొగుట(దుబ్బాక): జాతీయ జండాకు వందనం చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి



కొమురవెల్లి(సిద్దిపేట): మల్లికార్జున స్వామి ఆలయం వద్ద ఈఓ అన్నపూర్ణ జెండా ఆవిష్కరణ

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్

హుస్నాబాద్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ పిలుపునిచ్చారు. సీడీఎంఏ ఆదేశాల ప్రకారం 100 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం పట్టణ పరిశుభ్రత కోసం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది, స్థానికులతో కలిసి స్వచ్ఛతపై మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీచౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెట్లను రక్షించి పచ్చదనాన్ని కాపాడుకోవాలన్నారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మున్సిపల్ వాహనానికి అందించాలని, ప్లాస్టిక్ సంచులకు బదులుగా జ్యూట్ బ్యాగులను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ సంపత్‌రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న మల్లికార్జున్ తదితరులు

విద్యార్థులకు శిక్షణ తరగతులు

తొగుట(దుబ్బాక): మండలంలోని పెద్ద మాసాన్‌పల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శిక్షణా తరగతులను హెచ్‌ఎం రాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. డ్రాయింగ్, క్రాఫ్ట్, మంచి రాత, యోగా, పజిల్స్, ఆటాపాటలు, నైతిక విలువలను పెంపొందించే నీతి కథలు, పద్యాలతో శిక్షణా శిబిరం పది రోజుల పాటు నిర్వహించనున్నామని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు తరగతులు నిర్వహిస్తామని, ఉదయం స్నాక్స్ అందజేస్తామని చెప్పారు. మొదటి రోజు చేతిరాత నిపుణుడు యాదగిరి చిత్రలేఖనం, చేతిరాతపై శిక్షణ ఇచ్చారని, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కూడా హాజరుకావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, కవిత, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, దుర్గారెడ్డి, సత్యకుమార్ పాల్గొన్నారు.



చేతిరాతపై శిక్షణ ఇస్తున్న యాదగిరి

కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

గజ్వేల్‌రూరల్: కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీఐటీయూ ముందుకు సాగుతోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య అన్నారు. ప్రజ్ఞాపూర్‌లోని ఆర్టీసీ డిపో వద్ద సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో అద్దె బస్సు డ్రైవర్లకు వేతనాలు పెంచాలని డిపో మేనేజర్‌తో పాటు బస్సు యజమానులకు విన్నవించామన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం అద్దె బస్సు డ్రైవర్లు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. బస్సుల యజమానులతో చర్చలు నిర్వహించామని, ఫలితంగా డ్రైవర్లకు రూ.3వేలు పెంచడానికి అంగీకరించినట్లు తెలిపారు. ఈ ఒప్పందం రెండేళ్లపాటు అమలులో ఉంటుందని చెప్పారు. కార్మికుల సంక్షేమానికి సీఐటీయూ ముందుండి పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో అద్దెబస్సు యజమానులు నందు, శ్రీనివాస్, కిషోర్, యూనియన్ నాయకులు ప్రవీణ్, నర్సింహులు, నాగిరెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీకాంత్, సంపత్, మల్లేష్, సంతోష్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



డిపో వద్ద నినాదాలు చేస్తున్న డ్రైవర్లు, సీఐటీయూ నేతలు

ఆత్మకమిటీ చైర్మన్‌గా నరేందర్‌రెడ్డి

25 మంది డైరెక్టర్లతో నూతన కమిటీ



దుబ్బాక: వ్యవసాయ సబ్‌డివిజన్ ఆత్మకమిటీ చైర్మన్‌గా తొగుట మండలం లింగాపూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాంధారి నరేందర్‌రెడ్డి నియామకమయ్యారు. ఈ మేరకు 25 మంది డైరెక్టర్లను కూడా నియమిస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. దుబ్బాక ఏడీఏ మల్లయ్య ఉత్తర్వు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్‌ఐగా తిరుపతిరెడ్డి బాధ్యతలు



తిరుపతిరెడ్డి

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి ఎస్‌ఐగా బద్దిపడిగ తిరుపతిరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన కృష్ణారెడ్డి గత నెలలో బదిలీపై వెళ్లారు. తిరుపతిరెడ్డి సిద్దిపేట త్రీటౌన్‌లో ఎస్‌ఐగా పనిచేశారు.

దరఖాస్తుల ఆహ్వానం



కనకయ్య

దుబ్బాకటౌన్: ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కనకయ్య సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 21లోపు దరఖాస్తులను అందజేయాలని కోరారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ప్రారంభమవుతుందని తెలిపారు.

కాంగ్రెస్‌పై విమర్శలు అర్థరహితం: పీసీసీ నేత

గజ్వేల్: కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు అర్థరహితమని పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు అన్నారు. గజ్వేల్‌లో సోమవారం ఆయన విలేకరుతో మాట్లాడారు. రూ.21 వేల కోట్లు రుణమాఫీ, సన్న ధాన్యానికి రూ.500 బోనస్ అందించిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. మల్లన్నసాగర్ నిర్వాసితుల కష్టాలు ఇంకా తీరలేదని వాపోయారు.

కేసీఆర్ కృషితోనే తెలంగాణ సాకారం

ఎమ్మెల్సీ యాదవరెడ్డి

ములుగు(గజ్వేల్): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాటం ఫలితంగానే తెలంగాణ కల సాకారమైందని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని మామిడ్యాల ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోడూరి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో కేసీఆర్ ఎనలేని అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టించారన్నారు. ఆయన హయాంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించారని చెప్పారు. కార్యక్రమంలో మహ్మద్ జహంగీర్, భూపాల్‌రెడ్డి, అంజిరెడ్డి, నరేష్‌గౌడ్, జయమ్మ, లావణ్య, జుబేర్‌పాష, లింగారెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులుండాలి

గజ్వేల్‌రూరల్: ముదిరాజ్‌ల కులదైవమైన పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు అన్నారు. ఎర్రకుంట సమీపంలో నిర్మించతలపెట్టిన పెద్దమ్మతల్లి దేవాలయ పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ములుగు(గజ్వేల్): భూమిపూజ చేస్తున్న యాదవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు

అధికారుల భాగస్వామ్యం అవసరం



పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేటరూరల్: జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలలో దేశస్థాయిలో ఎ అవార్డు పొందిన జిల్లా మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కూడా అభివృద్ధి, సంక్షేమ పథకాలు విజయవంతమయ్యేలా అధికారులు కృషి చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డీఆర్‌ఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రెహమాన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

డీసీసీ అధ్యక్షుడు తూంకుంట

గజ్వేల్‌రూరల్: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం గజ్వేల్‌లో 100 రోజుల కార్యక్రమాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్యతో కలిసి పట్టణంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. పలువురు పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



గజ్వేల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న నర్సారెడ్డి

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

ఏసీపీ నర్సింహులు

కొండపాక(గజ్వేల్): నకిలీ విత్తనాలు అమ్మిన దుకాణాదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ఏసీపీ కె.నర్సింహులు హెచ్చరించారు. కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లోని ఎరువులు, పురుగు మందుల దుకాణాదారులతో సోమవారం కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నెముకగా నిలుస్తున్న రైతులను మోసం చేస్తే సహించేదిలేదన్నారు. నకిలీ విత్తనాలు, లూజ్‌గా విత్తనాలను విక్రయించవద్దని చెప్పారు. ఎరువు, విత్తన ప్యాకెట్‌ను రైతు కొనుగోలు చేసినప్పుడు ఎమ్మార్పీ ధరతో బిల్లును తప్పనిసరిగా ఇవ్వాలని, అలాగే రైతులు కూడా రశీదులను వ్యవసాయ విస్తరణాధికారులకు అప్పగించుకునేలా చూసుకోవాలని సూచించారు. అధిక ధరకు విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే వెంటనే పోలీస్టేషన్‌కు సమాచారం అందించాలని రైతులను కోరారు. కార్యక్రమంలో సీఐ లతీఫ్, ఎస్‌ఐ శ్రీనివాస్, దుకాణాదారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ నర్సింహులు

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ

సిద్దిపేటరూరల్: గంగమ్మ తల్లి ఆలయ రోడ్డుకు కావాల్సిన కల్వర్టుతో పాటు అభివృద్ధికి కృషిచేస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ హామీ ఇచ్చారు. మండల పరిధిలోని రాఘవాపూర్‌లోని గంగాభవాని సమేత గంగాధర స్వామి కల్యాణ ఉత్సవాల్లో సోమవారం ఆయన పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, కమిటీ హాలు, సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానన్నారు. కార్యక్రమంలో రమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హరికృష్ణ

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మండలంలోని మునిగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999–2000 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో వారంతా కలుసుకొని సందడి చేశారు. వారికి చదువు చెప్పిన గురువులకు శాలువాలు కప్పి సత్కరించారు.
– జగదేవ్‌పూర్(గజ్వేల్):

ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ చిలివేరు దినాకర్ తండ్రి జనార్ధన్, వయస్సు: 47 సం॥లు, నివాసం: చిలసాగర్ గ్రామం, మండలం ములుగు, జిల్లా సిద్దిపేట, చిలసాగర్ రెవెన్యూ గ్రామపరిధిలో గల ఇంటి నెం. 2–37నకు సంబంధించిన ఖాళీ స్థలం విస్తీర్ణం: 101–33 చ॥గజాలు, ఇట్టి ఖాళీ స్థలానికి **హద్దులు: తూర్పు:** జి.సుదర్శన్ రెడ్డి ప్లాట్, **పడమర:** అల్లం యాదయ్య ప్లాట్, **ఉత్తరం:** అల్లం యాదయ్య ప్లాట్, **దక్షిణం:** రోడ్, గల నా యొక్క క్లయింట్ డాక్యుమెంట్ 6408/2008, చిలసాగర్ నుండి ములుగు వెళ్ళే దారిలో పోయినది. ఇది ఎవరికైనా దొరికినచో ఈ క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

సం/- **Pogula Bagaiah,** Advocate
Gajwel, Siddipet - 502278.
Cell No.9346297025
Date: 02.06.2025